# 4th Foreign Office Consultations between India and Uruguay

November 30, 2021

## భారత్ మరియు ఉరుగ్వే మధ్య 4వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు

నవంబర్ 30, 2021

1. భారత్ మరియు ఉరుగ్వే మధ్య 4వ విడత విదేశాంగ కార్యాలయ సంప్రదింపులు, మాంటెవీడియోలో 2021 నవంబర్ 29న జరిగాయి. భారతీయ ప్రతినిధి బృందానికి విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ (ఎంఈఏ)లోని సెక్రటరీ (తూర్పు) Ms. రివా గంగూలీ దాస్ నేతృత్వం వహించగా, ఉరుగ్వే పక్షానికి ఉరుగ్వే ప్రభుత్వంలోని విదేశీ వ్యవహారాల డిప్యూటీ మంత్రి గౌరవనీయ Ms. కరోలినా ఆషే బాట్లే సారథ్యం వహించారు.

2. ఇరు పక్షాలు ప్రస్తుత ద్వైపాక్షిక సహకారాన్ని సమీక్షించచడంతో పాటు, వాణిజ్యం మరియు పెట్టుబడులను బలోపేతం చేసుకోవడం, ఔషధ ఉత్పత్తుల సరఫరా, ఇన్ఫర్మేషన్ టెక్నాలజీ రంగంలో సహకారం అలాగే ప్రజా సంబంధాలను పటిష్టం చేసుకోవడానికి తీసుకోవాల్సిన చర్యలను గుర్తించాయి.

3. కోవిడ్ మహమ్మారిని ఎదుర్కోవడం అలాగే వ్యాక్సిన్లు ఇంకా ఔషధాల సరఫరాతో పాటు కోవిడ్ సర్టిఫికెట్లను పరస్పరం గుర్తించడానికి సంబంధించిన అంశాలను కూడా వారు చర్చించారు.

4. వివిధ ప్రాంతీయ అంశాలపై కూడా ఇరు పక్షాలు తమ అభిప్రాయాలను పంచుకున్నాయి. బహుళపక్ష మరియు ప్రాంతీయ వేదికల్లో సహకారాన్ని బలోపేతం చేసుకోవాలన్న తమ సంకల్పాన్ని ఇరు పక్షాలు పునరుద్ఘాటించాయి.

5. ఈ సంప్రదింపులు స్నేహపూర్వక ఇంకా సుహృద్భావ వాతావరణంలో జరిగాయి. తదుపరి విడత సంప్రదింపులను పరస్పరం అనుకూలమైన తేదీలో న్యూఢిల్లీలో నిర్వహించేందుకు ఇరు పక్షాలు అంగీకరించాయి.

**మాంటెవీడియో**
**నవంబర్ 29, 2021**

DISCLAIMER: This is an approximate translation. The original is available in English on MEA's website and may be referred to as the official press release.